

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





గురువారం 27 ఫిబ్రవరి 2025 పేజీలు 8


# బిసి సంక్షేమ హాస్టల్‌ను సందర్శించిన మధుయాష్కిగౌడ్

- సమస్యలను స్వయంగా పరిశీలించిన యాష్కి
- 48 గంటల్లో ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయిస్తానని హామీ
- ఇతర సమస్యలన్ని ప్రభుత్వ యంత్రాంగంతో మాట్లాడి పరిష్కరిస్తానని భరోసా
- మధు యాష్కి తక్షణ స్పందనపై సంతోషం వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని బిసి సంక్షేమ హాస్టల్‌ను టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ సందర్శించారు. రెండు రోజుల క్రితం విధ్యార్థులు వచ్చి వసతి గృహంలో ఉన్న సమస్యలను యాష్కికి వివరించిన నేపద్యంలో మంగళవారం రాత్రి వనస్థలిపురం సుష్మ చౌరస్థాలోని వారి హాస్టల్‌ను సందర్శించి విధ్యార్థుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఫ్యాన్లు లేవని, చదువుకోవడానికి లైట్స్ లేక సరైన బోజనం అందివ్వడం లేదని తెలుసుకొని చలించిపోయారు. పాత బడిన భవనం కిటికీలు, తలుపులుసరిగా లేని కారణంగా గత అయదారేళ్లుగా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను విధ్యార్థులు వివరించారు. స్పందించిన మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం కొట్లాడింది, తెలంగాణ తీసుకువచ్చింది బిడ్డల భవిష్యత్తు బాగుండడం కోసమేనన్నారు. కానీ ఇంకా ఇలాంటి సంక్షేమ హాస్టళ్లలో అధ్వాన్న పరిస్థితి చూస్తే బాదేస్తుందన్నారు. ప్రభుత్వంతో పాటు బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి వసతి గృహాల సమస్యలను పరిష్కరిస్థానని తెలిపారు. ఇప్పటికే బిసి వెల్ఫేర్ అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు మిగతా 2లో

## ప్రజలందరికీ శివానుగ్రహం ఉండాలి

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రజలందరికీ శివానుగ్రహం ఉండాలని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని అమీర్ పేట డివిజన్ గురుమూర్తి నగర్లోని శ్రీ వినాయక దేవాలయానికి,కుర్మ బస్తీలో ఉన్న హనుమాన్ దేవాలయానికి బుధవారం విచ్చేశారు.దేవాలయాల ఆవరణలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితుల ఆశీర్వచనం అందుకున్నారు.సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా దైవానుగ్రహంతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.పార్వతి పరమేశ్వరులు వారికి ఆయురారోగ్యాలను, సుఖ సంతోషాలను కలిగించాలని ప్రార్థించారు.ప్రజలు ఆధ్యాత్మిక చింతన పెరుగుతోందని,ఇది సమాజంలో శాంతి సహృద్భావన పెంపొందిస్తుందని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవోలు నరేందర్ రెడ్డి, జయంతి, అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,నాయకులు నామను సంతోష్ మణికుమార్,ప్రవీణ్ రెడ్డి,గోపిలాల్ చౌహాన్,కూతురు నరసింహ,బలరాం,రామ్ నివాస్ బన్సాల్ తదితరులు మాజీ మంత్రితో పాటు ఉన్నారు.

## ఫాస్ట్ బౌలర్స్‌సూపర్ ఫార్టీ సెలెక్షన్స్ కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విజయ్ ఆనంద్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఫాస్ట్ బౌలర్స్ సూపర్ ఫార్టీ సెలెక్షన్స్ ఎం.ఎస్.కె. ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమి ఫౌండర్ ప్రసాద్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేనీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ,స్టార్ ఇండియన్ క్రికెటర్ మహ్మద్ సిరాజ్,ప్రకాశ్ తోపాటు పలువురు ముఖ్య అతిథులుకూడ పాల్గొన్నారు.

## ప్రత్యేక అభిషేకం, పూజలో ఎమ్మెల్యే



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః శివరాత్రి పర్వది నాన గాంధీనగర్ డివి జన్‌లో లలితా పరమేశ్వరి నిర్వహ ణలో ప్రత్యేక అభిషేకం, పూజలో ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ , బీఆర్ఎస్ నేత ముఠాజయసింహ పాల్గొన్నారు.


## శివాలయాలలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రత్యేక పూజలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధి లోని చంపాపేట, కొత్త పేట, మాన్సూ రాబాద్, బి.ఎన్. రెడ్డి.నగర్ డివిజన్ల శివాలయల నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్య క్రమంలో మాన్సూ రాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,కొత్తపేట డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,ఎల్.బి.నగర్ నియో జకవర్గ యువజన అధ్యక్షులు రవి ముదిరాజ్,మహేష్ రెడ్డి,జక్కిడి రఘువీర్ రెడ్డి,సదానంద్ రెడ్డి,ముద్దగోని సతీష్ గౌడ్ మరియు నియోజకవర్గ పరిధిలోని పలువురు సీనియర్ నాయకులు,పార్టీ అభిమానులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి శివయ్య కృప ఉండాలి

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: శివయ్య కృప గదులపై స్వామివారిని కోరుకున్నట్లు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తెలిపారు. మిగతా 2లో

## శక్తి గ్రూప్ పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.1700 కోట్ల పెట్టుబడిని ప్రకటించింది

SHAKTI
PUMPING LIFE

సోమాజిగూడ /మేజర్ న్యూస్ సోలార్ పంపులు మరియు మోటార్ల తయారీ మరియు సరఫరాదారు అయిన శక్తి పంపులు (ఇండియా) లిమిటెడ్, ఈరోజు మధ్యప్రదేశ్‌లో రూ.1700 కోట్ల గణనీయమైన పెట్టుబడిని ప్రకటించింది. పితంపూర్‌లోని సుమారు 64 హెక్టార్ల పారిశ్రామిక భూమిలో జరగనున్న విస్తరణ ద్వారా పునరుత్పాదక ఇంధన సౌర వేఫర్‌ల నుండి సౌర ఘటాలు, సౌర పంపింగ్ వ్యవస్థలు మరియు విద్యుత్ వాహన భాగాల కోసం అత్యాధునిక తయారీ యూనిట్లను ఏర్పాటు చేస్తారు, ఇది రాష్ట్రంలో భారీ ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్టులలో ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత, శక్తి పంపులు పంపులు, మోటార్లు, సౌర ఫలకాలు, నిర్మాణాలు, ఇన్వర్టర్లు మొదలైన సౌర పంపింగ్ పరిశ్రమ యొక్క అన్ని అవసరాలను తయారు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న దేశంలోనే మొదటి కంపెనీ అవుతుంది.

1982లో స్థాపించబడిన శక్తి పంపులు భారతీయ మార్కెట్లో 40 సంవత్సరాలకు పైగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉన్నాయి. ఈ కంపెనీ గృహ, వ్యవసాయ, పారిశ్రామిక, సౌర మరియు మురుగునీటి పంపులతో సహా విస్తృత శ్రేణి పంపులను అందిస్తుంది, ఇవి విస్తృత శ్రేణి అవసరాలను తీరుస్తాయి. భారతీయ సౌర పంపు మార్కెట్లో గుర్తింపు పొందిన నాయకుడు, శక్తి పంపులు ఇంధన సామర్థ్యం మరియు స్థిరత్వంపై ప్రాధాన్యతనిస్తూ ప్రపంచవ్యాప్తంగా 100 కి పైగా దేశాలకు తన ఉత్పత్తులను ఎగుమతి చేస్తుంది. కంపెనీ స్థిరంగా బలమైన ఆర్థిక పనితీరు మరియు లాభదాయకతను ప్రదర్శించింది. శక్తి పంపులు సౌర పంపుల కోసం కొత్త మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ పి.ఎం కుసుమ్ యోజన యొక్క ఛానెల్ భాగస్వామి కూడా, పునరుత్పాదక ఇంధన పరిష్కారాలకు దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది.

శక్తి పంపులు (ఇండియా) లిమిటెడ్ చైర్మన్ దినేష్ పాటిదార్ మాట్లాడుతూ, "ఈ ముఖ్యమైన పెట్టుబడి మధ్యప్రదేశ్ మరియు దాని వృద్ధి పథం పట్ల మా అచంచల నిబద్ధతను నొక్కి చెబుతుంది. రాష్ట్రం యొక్క అపారమైన సామర్థ్యాన్ని మరియు దాని అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని మేము విశ్వసిస్తున్నాము. ఈ విస్తరణ పునరుత్పాదక ఇంధనం మరియు ఎలక్ట్రిక్ వాహన రంగాలలో మా స్థానాన్ని బలోపేతం చేస్తుంది, అలాగే గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా ఈ ప్రాంతం యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుందన్నారు.

## ప్రజలందరికి శివయ్య కృప ఉండాలి





**మొదటిపేజీ తరువాయి...** బుధవారం మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని శివాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జెస్ కాలనీ శివాలయం, వీరన్న గుట్ట శ్రీ భద్రకాళి రామలింగేశ్వర స్వామి శివాలయ క్షేత్రం, శివ గంగా కాలనీ శివాలయం, సోమనాథ శివాలయ క్షేత్రం, సహారా స్టేట్ శివాలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ సహారా ఎస్టేట్స్ లో ఉన్న శివాలయం నా చిన్నప్పటి నుండి పూజిస్తున్న ఎంతో పవిత్రమైన దేవాలయం అని, నా డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరునికి పాలాభిషేకం చేసి మనస్ఫూర్తిగా కోరుకుంటూ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. హయత్ నగర్ వీరన్న గుట్ట ప్రాచీనమైన దేవాలయం పైకి వాహనాలు వెళ్లేందుకు, జాతీయ రహదారి పై నుండి గుట్టపై వరకు కాషాయ తోరణాలతో, రాత్రి సమయంలో విద్యుత్ దీపాలతో అద్భుతమైన అన్ని ఏర్పాట్లను వారం రోజుల నుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయడం జరిగిందని, ఈరోజు సాయంత్రం 8 గంటల నుండి అంగరంగ వైభవంగా భక్తి పారాయణ పాటలతో భజన కార్యక్రమంతో శివరాత్రి ఉపవాస దీక్షను గుట్టపైనే నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లను చేయడంతో పాటు స్వయంగా నేను కూడా వీరన్న గుట్ట పైన జాగరణ 2 సంవత్సరాల నుండి చేయడం జరుగుతుందని యధావిధిగా ఈ సంవత్సరం కూడా ఇంకా అంగరంగ వైభవంగా ఏర్పాట్లన్నీ చేసి రాత్రి జాగరణ ఇక్కడే చేస్తున్నానని తెలిపారు. వీరన్న గుట్ట పైన అన్ని ఏర్పాట్లు చేసి,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేసిన వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు, వీరన్న గుట్ట శివాలయం సేవాసమితి, తనతోపాటు మా కార్యకర్తలందరికీ, నా అభిమానులకి అసూయ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## శివుడి అనుగ్రహంతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: మహా శివుడి అనుగ్రహం ప్రజలపై ఉండి, సుఖ సంతోషాలతో ఉండాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాకు చైర్మన్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా కోరుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా నాగోల్ లోని ఆయన నివాసంలో శివుడికి ప్రత్యేక అభిషేకం పూజలు చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి కౌసల్య కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ హాస్టల్‌ను సందర్శించిన మధుయాష్కిగౌడ్

**మొదటిపేజీ తరువాయి...** విధ్యార్థుల చదువులకు ఆటంకం అవుతున్న నేపధ్యంలో తమ మధు యాష్కి ఫౌండేషన్ ద్వారా 48 గంటల్లో విధ్యార్థులకు ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు అత్యవసర వస్తువులు అందిస్థానని హామీ ఇచ్చారు. మిగతా సదుపాయలను కూడా ప్రభుత్వం ద్వారా చేయిస్థానని విధ్యార్థులకు భరోసా ఇచ్చిరు. హాస్టల్ భవన యజమానితో మాట్లాడి వెంటనే కొత్త తలుపులు, కిటికీలు, ఏర్పాటుతో పాటు అత్యవసర మరమ్మతులు చేయాలని సూచించారు. హాస్టల్‌లో సమస్యల విషయంపై బిసి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేశురాంతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. విధ్యార్థులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు. స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మధు యాష్కి గౌడ్‌కు విధ్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. మధు యాష్కి సూచన మేరకు బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ కేశురాం హాస్టల్ ను సందర్శించి సమస్యలు పరిష్కిరిస్తానని విధ్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, హయత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగోని రవీందర్‌గౌడ్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, దాము మహేందర్ యాదవ్, కొండోజు శ్రీనివాస్, అంతటి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వివిధ ప్రాంతాల్లో గల శివాలయాలను ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి ఆలయ పండితులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పరమశివుడి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడిపంటలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని పరమశివుడిని కోరుకున్నట్లు అయన తెలిపారు. అనంతరం ప్రజలు అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి : నర్సారెడ్డి భూపతిరెడ్డి




దుందిగల్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట పెన్నిధిగా మారిందని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుందిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట వాస్తవ్యులు నవీన్ కుమార్ కి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అందజేశారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నిత్యం ప్రజల కోసం కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేష్ ముదిరాజ్, దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అర్కల విజయ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని లింగోజిగూడ డివిజన్ పరిధిలోని శివాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి దంపతులు స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్.

## శంకరమఠంలో కుటుంబ సమేతంగా విశేష పూజలు నిర్వహించిన సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్



నల్లకుంట, మేజర్ న్యూస్: మహాశివరాత్రిని పురస్కరించుకుని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ బుధవారం కుటుంబ సమేతంగా శంకరమఠంలో పలు విశేష పూజలు నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపారు. పండితులు వేద మంత్రాలతో నిర్వహించిన రుద్ర హోమంలో పాల్గొన్నారు. సాయంత్రం సంప్రదాయబద్ధంగా ప్రదోషకాల శతరుద్రాభిషేకం జరిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాస మూర్తి తగిన ఏర్పాట్లు చేశారు.

# హిందీని స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారత జాతిని ఏకం చేసి , జాతీయ సమైక్యతను పెంపొందించి, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి దేశ అధికార భాషగా గుర్తింపు పొందిన హిందీని తమ స్వార్థ రాజకీయాల ప్రయోజనాల కోసం వాడుకోవద్దని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కు హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్ గైబువల్లి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొద్ది రోజుల నుండి హిందీ భాషకు వ్యతిరేకంగా స్టాలిన్ మాట్లాడడం ఒకరకంగా దేశ అధికార భాష హిందీని అవమానించడమేనని అన్నారు. హిందీ భాష అమలుపై తమ వ్యక్తిగత అభిప్రాయంగా కాకుండ తమిళనాడులోని ప్రజలు, విద్యార్థుల అభిప్రాయాన్ని సేకరించి తద్వార నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు. తమ వ్యక్తిగత అభిప్రాయాన్ని తమ రాష్ట్ర ప్రజలకే కాకుండా ఇతర హిందీ భాషేతర రాష్ట్రాలకు అంటించాలని చూడడం మంచిది కాదన్నారు. స్టాలిన్ కు నూతన విద్యా విధానం మీద అభ్యంతరాలు, సమస్యలు వుంటే కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రపంచ దేశాలు హిందీ భాషపై ఆసక్తి చూపి వారి దేశాలలోని యూనివర్శిటీలలో హిందీ భాషా విభాగాలను ప్రారంభించాయని,చాలా దేశాలలో పాఠశాల స్థాయిలో హిందీ భాషను ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంపిక చేసుకునే అవకాశమును అక్కడి ప్రభుత్వాలుఅవకాశం కల్పిస్తున్నాయని గుర్తు చేశారు .ప్రపంచీకరణలో భాగంగా ప్రపంచమంతా ఒక్క చోటికి చేరుతుంటే ఇంకా ఈ రాజకీయాలేంటని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వివిధ భాషలలో ప్రావీణ్యం వుంటే విద్యార్థులకు మంచి భవిష్యత్తు వుంటుందని హిందీ భాష వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశములు కూడ బాగున్నాయన్నారు. అదే విధంగా తెలుగు రాష్ట్రాలలో ప్రాథమిక స్థాయి నుండి దేశ అధికార భాష హిందీని ప్రవేశపెట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. దీని వలన రెండు రాష్ట్రాలలోని విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు వుంటుందని తెలిపారు. అదేవిధంగా హిందీ భాషేతర రాష్ట్రాల నుండి ఎంపికైన లోక్ సభ, రాజ్యసభలోని పార్లమెంటు సభ్యులందరికి హిందీ భాష శిక్షణ తరగతులను నిర్వహించి హిందీ భాష నేర్చుకునే అవకాశం కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోరింశాఖామంత్రి అమిత్ షా, లోక్సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ స్పీకర్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్డ్ కి విన్నవించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అవకాశమిస్తే తమ సంస్థ హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో హిందీ భాషా శిక్షణా తరగతులు నిర్వహించడానికి సిద్ధమని తెలిపారు. హిందీ భాషేతర పార్లమెంటు సభ్యులందరూ తమ రాష్ట్రాల,తమ ప్రాంతాల, ఇతర ఏ సమస్యలనైన పార్లమెంట్లో హిందీ భాషలో ప్రశ్నించడం, తెలియజేయడం వలన దేశ ప్రజలందరికీఅర్థమవుతుందని, దీని వలన తమ తమ రాష్ట్రాల, ప్రాంతాల ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు.హిందీ భాషను వ్యతిరేకించే రాజకీయ నాయకులందరు హిందీ భాష వ్యతిరేక మాటలకు స్వస్తి పలకాలని లేదంటే జాతీయ సమైఖ్యతకు నష్టం వాటిల్లే ప్రమాదం వుందని గుర్తించాలని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆధునిక స్కల్ బేస్ శస్త్రచికిత్సతో యువకుడి ప్రాణాలు కాపాడిన కేర్ హాస్పిటల్స్ వైద్యులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):39 ఏళ్ల వల్లమల్ల రాజు అనే రోగి 10 నెలలుగా దీర్ఘకాలిక తలనిర్మాల్యం (గిడ్డినెస్),వినికిడి సమస్యలతో బాధపడుతున్నారు.మందులు ఎన్నో వాడిన లాభం లేకపోవడంతో,మలక్ పేట లో ఉన్న కేర్ ఆసుపత్రి వైద్యుడు డా. మొహ్మద్ హమీద్ షరీఫ్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ ను సంప్రదించగా ఈ కేసును న్యూరోసర్జరీ, ఈఎన్టీ, కార్డియాలజీ విభాగాల నిపుణులతో కూడిన బృందం సమగ్రం గా పరిశీలించిన తర్వాత బాహ్యంగా నిర్వహించిన స్కానింగ్లో ఎడమ సెరెబెల్లో-పాంటైన్ ట్యూమర్ గుర్తించారు. ఇది మెదడు కండరాలపై తీవ్రమైన ఒత్తిడిని కలిగించి తదుపరి పరిశోధనల్లో వినికిడి లోపం తీవ్రంగా ఉందని నిర్ధారించారు. శస్త్రచికిత్స లో తర్వాత సంభవించే ముఖ పారాలిసిస్, సంపూర్ణ వినికిడి కోల్పోవడం వంటి ప్రమాదాల గురించి వైద్యులు కుటుంబ సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా డా.మొహ్మద్ హమీద్ షరీఫ్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్.(కేర్ హాస్పిటల్స్, మలక్పేట్) మాట్లాడుతూ, ఇలాంటి సమస్య కలిగిన రోగికి ఆధునిక ఇంట్రాఓపరేటివ్ న్యూరో-మానిటరింగ్ సాంకేతికతతో క్లిష్టమైన స్కల్ మైక్రోన్యూరోసర్జరీ బేస్ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ అత్యాధునిక శస్త్రచికిత్స రోగి భద్రతను మాత్రమే కాకుండా,ముఖ్యమైన నాడీ వ్యవస్థను కాపాడటం లో కూడా కీలక పాత్ర పోషించింది తెలిపారు. శస్త్రచికిత్స సమయంలో ఇంట్రా ఓపరేటివ్ న్యూరో-మానిటరింగ్, సాంకే తికతను ఉపయో గించి, ముఖం ట్రైజెమినల్ నాడుల స్థితిని నిరంతరం పర్యవేక్షించారు. ట్యూమర్ను అత్యంత కచ్చితత్వంతో తొలగించడంతో రోగికి ముఖం వికార పడలేదు, శస్త్రచికిత్స అనంతరం స్వల్పంగా వినికిడి మెరుగుపడింది. శస్త్రచికిత్స అనంతరం ఎస్ఐసియూ లో రోగిని పర్యవేక్షించగా ,మూడో రోజుకల్లా పోస్ట్-ఆపరేటివ్ డ్రైన్ ఫోలీస్ కాథెటర్ తొలగించారు.



ఆరోగ్య స్థితి నిలకడగా ఉండడంతో రోగిని డిశ్చార్జ్ చేశారు.డా. మొహ్మద్ హమీద్ షరీఫ్ మాట్లాడుతూ, "స్కల్ బేస్ సర్జరీలు అత్యంత సంక్లిష్టమైనవి, అత్యధిక నైపుణ్యం అవసరమయ్యే చికిత్సలు. ఐఓఎన్ఎం సాంకేతికత సహాయంతో నాడీ వ్యవస్థను పరిరక్షించగలిగాము. ఇది కేర్ హాస్పిటల్స్ యొక్క అభ్యున్నత న్యూరోసర్జికల్ నైపుణ్యాన్ని నిరూపిస్తుందని తెలిపారు. ఈ సందర్బంగా కేర్ హాస్పిటల్స్ జోనల్ సీ.ఓ .ఓ బిజు నాయర్ మాట్లాడుతూ,కేర్ ఆసుపత్రి అత్యాధునిక వైద్య సాంకేతికతలను ఉపయోగించి ,మల్టీ-డిసిప్లినరీ యాప్రోచ్తో అత్యుత్తమ వైద్యం అందిస్తున్నాం. ఈ విజయవంతమైన శస్త్రచికిత్స కేర్ హాస్పిటల్స్ న్యూరోసర్జరీలో నిపుణతను రోగుల సంక్షేమంపై కట్టు బాటుతో ఉన్నామని తెలిపారు.

# నోటి శుభ్రతకు పెద్దపీట..

- మరింత ఆరోగ్యం దిశగా ఓ ముందడుగు
- డాక్టర్ సోనియా దత్తా,ఎండీఎస్, పీహెచ్డీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నోటి పరిశుభ్రత రోజువారీ మనం చేసే పని కంటే ఎక్కువ. ఇది మిమ్మల్ని ఆరోగ్యకరంగా, సంతోషం గా ఉంచేందుకు అవసరమైన టికెట్. నోరు శుభ్రంగా, తాజాగా అనిపించినప్పుడు, అది ఆత్మవిశ్వాసం, మానసిక స్థితి, అన్నింటికంటే ముఖ్యంగా, మీ ఆరోగ్యాన్ని సూచిస్తుంది. 85% కంటే ఎక్కువ మంది భారతీయులకు నోటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ తెలిపింది.దీన్ని బట్టి నోటి సంరక్షణ ప్రాధాన్యం స్పష్టంగా తెలుస్తుంది. సరైన నోటి సంరక్షణను దాటవేయడం వల్ల పళ్లలో రంధ్రాలు, చిగుళ్ల సమస్యలు లేదా దారుణమైన నోటి దుర్వాసన లాంటి సమస్యలు వస్తాయి. అయితే, కొన్ని స్మార్ట్,సరళమైన దశలు బాధాకరమైన, ఖరీదైన దంత చికిత్సల నుంచి మిమ్మల్ని కాపాడగలవు. మీ నోటి ఆరోగ్యాన్ని తగిన విధంగా ఉంచడానికి కొన్ని ఆచరణాత్మక చిట్కాలతో పాటు, మీ నోటి సంరక్షణ దినచర్యను మీరు ఎలా పెంచవచ్చో పరిశీలిద్దాం.నోటి సంరక్షణలో ప్రాథమికాంశాలు : నోటి సంరక్షణ ఏబీసీలతో ప్రారంభమవుతుంది. అవి: బ్రషింగ్, ఫ్లాసింగ్, క్రమం తప్పకుండా దంత పరీక్షలు. మంచి పేస్టు ఉపయోగించి రోజుకు రెండుసార్లు పళ్లు తోముకుంటే పళ్ల మీద గారలు, బాక్టీరియా దరిచేరవు. అలాగని తొందర పడకండి. మీ దంతాలకు పూర్తి రెండు నిమిషాలు ఇవ్వండిబీ మూల ప్రాంతాలు గారలు, బ్యాక్టీరియాకు రహస్య స్థావరాలు కావచ్చు. క్రమం తప్పకుండా దంత పరీక్షలు చేయించాలి. రాబోయే సమస్యలను ముందుగానే గుర్తించడానికి ఇవి ఉపయోగపడతాయి. చిన్న చిన్న సమస్యలు పెద్దవిగా, ఖరీదైనవిగా మారకుండా నిరోధించే ట్యూన్-అప్ లుగా వాటిని భావించండి.2. ఆధునిక సంరక్షణలో ఆయుర్వేద విజ్ఞత: మీ దంతాలను జాగ్రత్తగా చూసుకోవడానికి కఠినమైన రసాయనాలు అక్కర్లేదు. నోటి సంరక్షణ విషయానికి వస్తే ఆయుర్వేదం శక్తిని చాలామంది విశ్వసిస్తున్నారు. శతాబ్దాలుగా లవంగం, పుదీనా లాంటి ఆయుర్వేద పదార్థాలు శ్వాసను తాజాగా ఉంచి, చిగుళ్ళ ఆరోగ్యానికి తోడ్పడతాయని నమ్ముతారు. లవంగం చిగుళ్ళకు ఉపశమనం కలిగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను అందిస్తుంది, పుదీనా మీ నోటికి రిఫ్రెష్ చేసే అనుభూతిని కలిగిస్తుంది. డాబర్ రెడ్ పేస్ట్ లాంటి ఉత్పత్తులు ఈ ఆయుర్వేద జ్ఞానాన్ని ఉపయోగించుకుంటాయి. ఆయుర్వేద పదార్థాలను అత్యాధునిక సైన్సుతో మిళితం చేసి మీకు రెండు ప్రపంచాలలో ఉత్తమమైన వాటిని అందిస్తాయి. మీ నోటి సంరక్షణకు ఈ సహజ పదార్థాలను జోడించడం మీ నోటికి కొంచెం అదనపు శ్రద్ధ ఇవ్వడమే అవుతుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా, రిఫ్రెష్ గా ఉంచుతుంది.3. చిన్న అలవాట్లు- పెద్ద ప్రయోజనాలు: శాశ్వత నోటి ఆరోగ్యం కోసం లవంగం నూనె, ఆయిల్ పుల్లింగ్, పసుపు, కలబంద లాంటి ఆయుర్వేద పదార్థాలను చేర్చండి. లవంగం నూనె, ఆయిల్ పుల్లింగ్ బ్యాక్టీరియాను తగ్గిస్తాయి. పసుపు, కలబంద చిగుళ్ళకు ఉపశమనం కలిగిస్తాయి. ఎనామిల్, చిగుళ్ళను రక్షించడానికి మృదువైన బ్రష్తో సున్నితంగా బ్రష్ చేయండి. ప్రతి 3-4 నెలలకు ఒకసారి బ్రష్ మార్చండి.

# గుడ్డు తినండి ఆరోగ్యంగా ఉండండి

**ఏపౌల్ట్రీ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ప్రోటీన్ డే దినోత్సవం**



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : మన శరీర ఎదుగుదలలో, ఆరోగ్యం విషయంలో ప్రొటీన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రొటీన్ అనేది శరీర నిర్మాణానికి, ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షులు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. బుధవారం ప్రపంచ ప్రొటీన్ దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్లోని సంస్థ కార్యాలయంలో పౌల్ట్రీ ఇండియా, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యాన్ఫ్యాక్చరర్స్ అసోసియేషన్(ఐపీఈఎంఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ దేశంలో 73 శాంతి మంది ప్రొటీన్ లోపంతో బాధపడుతున్నారని జనాభాలో 17 శాతం మంది తక్కువ బరువు, వాటివల్ల కలిగే సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రతిరోజూ ఒక కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ తీసుకోవాలని సిఫారసు చేసిందని ఒక గుడ్డు సగటున 6 గ్రాముల ప్రొటీన్ను అందిస్తుందని అన్నారు. గుడ్డులో అత్యంత విశేషమైన పోషకాలు లభ్యమవుతాయని అందువల్ల ప్రతి ఒక్కరు రోజు ఒక గుడ్డు తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

# కుంభమేళాకు తరలిన జిమ్నాసిస్ట్ 'నేహా చౌదరి'

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళా బుధవారం ముగిసింది. శివరాత్రి పర్వదినం కావడంతో సామాన్య భక్తులతో పాటు సెలబ్రిటీలు కూడా కుంభమేళాకు హజరై నారు.నగరానికి చెందిన ప్రముఖ జిమ్నాసిస్ట్, యాంకర్ మచ్చ. నేహా చౌదరి 'పంచగంగ ఘాట్' వద్ద పవిత్ర స్నానం ఆచరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహాశివ రాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. తాను కాశీకి రావడం, అక్కడి నుంచి ఈ మహాశివరాత్రి రోజు సూర్యోదయానికి ముందే గంగానదిలో స్నానం ఆచరించడం, తనకు ఎంతో ఆనందంగా ఉందని,తనకి ఇదో మరుపురాని అనుభూతి అన్నారు. ప్రతి ఒక్కరిపై ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ఉండాలని, అందరూ బాగుండాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. తదనంతరం కాలభైరవ దేవాలయం దర్శించుకున్నట్లు 'నేహా' తెలిపారు.





హైదరాబాద్ / మేజర్ న్యూస్ : శివరాత్రి పర్వదినం సందర్భంగా, బుధవారం గన్ ఫౌండ్రి లోని శివుని గుడిని దర్శించుకున్న, బి ఆర్ ఎస్, రాష్ట్ర నాయకులు సంతోష్ గుప్తా, ఇతర నేతలు. ప్రతి సంవత్సరం, శివరాత్రిని పురస్కరించుకుని, ఆ దేవ దేవుని ఆశీస్సులు స్వీకరించడం ఆన వాయితీగా, కొనసాగుతోందని, సంతోష్ గుప్తా వెల్లడించారు. ఆయ నతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

In the court of the Hon'ble XI Junior Civil Judge City Civil Court at Secunderabad
O.S No. 118 of 2025
Between:
Joginder Nath Laul & others ...Plaintiffs
And
The Tahsildar & others ...Defendants
To,
All Concerned
Please take notice that the above suit in O.S No.118 of 2025 for declaration of legal heirs is filed before this Hon'ble Court by the plaintiffs against defendants and the same is coming up for appearance and the same stands posted on 06.03.2025. Please make it convenient to present either in person or through your Counsel before the above Hon'ble court at 10.30 A.M on 06.03.2025, if you fail to appear on the above date the matter will be heard and decided as exparte.
(By order of the Court)
Sd/- JAKKULA SRIDHAR
Advocate
Plot No.2, Road No.6, Trimurthy Colony, Mahindra Hills, East Marredpally, Secunderabad - 500 026.

# సోమనాథ క్షేత్రాన్ని దర్శించుకున్న గద్దె విజయ్‌నేత దంపతులు



▶▶ మహా దేవునికి ప్రత్యేక పూజలు ▶▶ విజయ్‌నే తను శాలువాతో సత్కరించిన క్షేత్ర నిర్వాహకులు ▶▶ పరమేశ్వరుడి దయతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి : గద్దె విజయ్‌నేత

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం లోని సోమనాథ క్షేత్రంలో మహా శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు విషేశంగా పాల్గొని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డి విజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పోరేటర్ గద్దె విజయ్‌నేత కుటుంబ సభ్యులతో కలిసి క్షేత్రాన్ని దర్శించుకొని మహా దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర నిర్వాహకులు కౌశిక్ మహర్షి విజయ్‌నేతను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్‌నేత మాట్లాడుతూ పవిత్రమైన సోమనాథ క్షేత్రాన్ని భక్తులు విశేషంగా దర్శించుకొని పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం, క్షేత్రం భక్తులతో కిటకిటలాడడం సంతోషాన్ని కల్గించిందన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని, అందుకోసం ప్రతి ఒక్కరు సమయానుకూలంగా ఆలయాల సందర్శన చేయడం అవాటుగా చేసుకోవాలన్నారు. మహాదేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, భగవంతుని ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. క్షేత్రాన్ని దర్శించుకున్న వారిలో భానుప్రియ, లాస్య, దిలీప్, చిన్న యాదవ్, విజయ్ తదితరలు ఉన్నారు.

## అధ్వాన్నంగా మారిన జియాగూడ కమేళా ప్రధాన రోడ్డునుంచి కేసరి హనుమాన్ చౌరస్తా ప్రధాన రోడ్డు

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్జి,మేజర్‌న్యూస్ః జియాగూడ కమేళా ప్రధాన గేట్‌నుంచి,కేసరి హనుమాన్ చౌరస్తావరకుగల ప్రధాన రోడ్డు అధ్వాన్నంగా మారిందని, ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించాలంటేనే, వాహనదారులు,పాదాచారులు పడరాని పాట్లు పడుతున్నారని,ఈ ప్రధాన రోడ్డులో ఏడాది కాలంగా కొత్తగా వేసిన సి.సి.రోడ్లను త్రవ్వడం,మూయడం పనులు కొనసాగుతున్నాయని,స్థానిక బి.జె.పి. సీనియర్ నేత బండారి నరహరి ఆరోపించారు. బుధవారం జియాగూడ కమేళావద్ద ఆయన "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ ఇక్కడి ప్రధాన రోడ్డు దుస్థితి గురించి వివరించారు. ఈ మార్గంలో సివరేజీ,వర్షపు నీటి కాలువ పైప్‌లైన్‌వేసి, ముక్కలుగా మార్చి వేసి, సి.సి.రోడ్డును నిర్మించారు. ఈ నిర్మాణానికి నెలలపాటు పనులు చేపట్టడంతో, ఈ మార్గంలో పయనించేవారు తీవ్ర ఇబ్బందులకు గురిఅయిన విషయం స్థానికులకు,వాహనాదారులకు,పాదాచారులకు తెలిసిందేనని ఆయన చెప్పారు. రోడ్డు వేసి మూడు నెలలు తిరక్కుండానే,తిరిగి కొత్త రోడ్డును బంద్‌చేసి,పైప్‌లైన్ మరమ్మతులు పనులు చేసి,ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం మ్యాన్‌హోల్ చుట్టూ పకడ్బందిగా సిమెంట్‌తో బందోబస్తుగా ఉండవల్సి ఉండగా, కేవలం చుట్టూముట్టూ మట్టివేసి,చేతులు దులుపుకోవడంతో, తిరిగి గుంతగా ఏర్పడిందన్నారు. మ్యాన్‌హోల్ నుంచి ఓవర్ ఫ్లో అయిన మురికినీరు రోడ్డుమీద పొంగిపోర్లడంతో,ఈ ప్రధాన రోడ్డులో తిరిగి సమస్యలు తలెత్తినాయని,ఈ విషయంలో స్థానిక కార్పొరేటర్ తనకేమి పట్టింపులేకుండా వ్యవహారించడంవల్లనే, ఈ ప్రధాన రోడ్డులో తరచుగా మురికినీరు పొంగిపోర్లడంవల్ల ఈ మార్గంలో రాకపోకలు కొనసాగిస్తున్న వాహనదారులమీద మురికినీరు పడడంవంటి సమస్య నెలకొనడంతో, ఈ మార్గంలో రాకపోకలు వాహనాదారులను, పాదాచారులను చుక్కలు చూపిస్తున్నాయన్నారు. ఇక్కడి ప్రధాన రోడ్డులో నెలకున్న సమస్యను జల మండలి,బల్దియాకు చెందిన ఇంజినీరింగ్ అధికారులు,స్థానిక కార్పొరేటర్‌లుకల్సి సమన్వయంతో వ్యవహారించి, తక్షణమే ఈ ప్రధాన రోడ్డులో నెలకున్న సమస్యను పరిష్కరించాలని,లేనిచో,వచ్చే బల్దియా ఎన్నికల్లో స్థానిక ప్రజలో సంబంధిత అధికారులకు,స్థానిక కార్పొరేటర్‌కు తగిన గుణపాఠం నేర్పుతారని బండారి నరహరి హెచ్చరించారు.



## జనన-మరణ సర్టిఫికేట్లకోసం మీ సేవాలోనే దరఖాస్తు చేసుకోవాలి : డా. వెంకటరమణ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్జి,మేజర్‌న్యూస్ః జనన-మరణ సర్టిఫికేట్లకోసం దరఖాస్తుదారులు తప్పని సరిగ్గా మీ సేవా కేంద్రంలోనే దరఖాస్తు చేసుకుని, అక్కడినుంచే మీకు కావల్సిన ధృవీకరణ పత్రాన్ని పొందాలితప్పా,దళారులను ఏమాత్రం ఆశ్రయించి మోసపోవద్దని బల్దియా గోషామహల్ సర్కిల్-14 ఏ.ఎం.హెచ్.ఓ. డా. వెంకటరమణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టం ఎంతో పకడ్బందిగా ఉందని, ఏవరైనా తప్పుడు పత్రాలు సమర్పించి, జనన,మరణ ధృవీకరణకు దరఖాస్తు చేసుకుంటే,వారు బి.ఎన్.ఎస్.చట్టంకింద కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. దరఖాస్తుదారులు తమకు కావల్సిన జనన-మరణాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలకోసం తప్పని సరిగ్గా మీ సేవకు వెళ్ళి దరఖాస్తు చేసుకోవాలని, ఏమాత్రం దళారులను,బ్రోకర్లను ఆశ్రయించవద్దని,వారిని ఆశ్రయిస్తే, మీకే తగిన నష్టం వాటిల్లుతుందని ఆయన హెచ్చరించారు.


## సర్వేశ్వరునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని ఆలయాలు ఓం నమ: శివాయ, హర్‌హర్ మహాదేవ్ నామస్మరణతో మారుమ్రోగాయి. మహాశివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని బుదవారం రహ్మత్‌నగర్ డివిజన్‌లోని శ్రీ భక్తమార్కెండేయ శివాలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు శివునికి అభిషేకాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారి గోపాల్ మహారాజ్ మాట్లాడుతూ ప్రతీ యేడు లాగ నేడు సైతం స్వామి వారికి ఉదయం 5 నుండి 12 గంటల వరకు అభిషేకాలు,రాత్రి 7 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం అలాగే 12 గంటలకు స్వామి వారి లింగోద్భవ దివ్య దర్శనం కల్పించడానికి ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేస్తునట్లు పుజారి గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, రవిందర్, విజయ్, భాస్కర్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఓం నమః శివాయ

### - ఘనంగా మహాశివరాత్రి వేడుకలు





హయత్ నగర్, మేజర్ న్యూస్ః మహాశివుడి మహాశివరాత్రి పర్వది నాన హర హర మహా దేవ.. శంభో శంకర అంటూ నీలకంఠ స్వామిని భక్తి ప్రపత్తులతో కొలి చేందుకు భక్తులు.. చిన్నా, పెద్ద అందరూ ఆలయాలకు క్యూ కట్టారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో బుధవారం తెల్లవారు జాము నుంచే శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి, ఉపవాస దీక్షలు ప్రారంభించారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని అన్మగల్ హయత్ నగర్‌లోని శివాలయంతో పాటు డివిజన్‌లోని ఆయా కాలనీల్లో వెలసిన ఆలయాలు, మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట, డివిజన్ కేంద్రంలోని శివాలయాలు, నాగోల్ డివిజన్ పరిధిలోని ఆనంద్ నగర్, జైపురికాలనీతోపాటు ఆయా కాలనీల్లోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. పలువురు ప్రజాప్రతినిధులు స్వామి ప్రత్యేక పూజలకు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. మూడు డివిజన్ల పరిధిలోని ఆలయాల్లో రాత్రి జాగారంలో భాగంగా భజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా భక్తి ప్రవచనాలు, పాటలతో అలరించాయి.

## సత్యహరిశ్చంద్ర పద్యనాటక ప్రదర్శన..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చలన చిత్ర అభివృద్ధి సంస్థ, శ్రీరామకృష్ణ నాట్యమండలి సాంస్కృతిక సేవా సంస్థ సాంస్కృతిక కళావైభవాన్ని నిర్వహించారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని సత్యహరిశ్చంద్ర వారణాసి ఘట్టము నుండి ప్రదర్శన నిర్వహించారు. శవఅనుగ్రహం పై ముదిగొండ విశ్వేశ్వరశాస్త్రి ప్రవచనం నిర్వహించారు. డా.జొన్నలగడ్డ జగన్మోహనరావు -హరిశ్చంద్రుడు, గంధం రాజేశ్వరి-చంద్రవతి, కే.గణేష్ కుమార్-నక్షత్రకుడు, మాస్టర్ అభినవ్-లోహితాస్యుడు, వి.సూర్యప్రకాశ్-కాలకౌశికుడు పాత్రల్లో తమ అద్భుత నటన ప్రదర్శించారు. డా.జొన్నలగడ్డ జగన్మోహనరావు సీనియర్ రంగస్థల నటుడు, సంస్థ నిర్వాహకుని ఆధ్వర్యంలో ఈ పద్యనాటక ప్రదర్శన జరిగింది. జొన్నలగడ్డ శ్రవణ్‌కుమార్ హార్మోనియం, పువ్వుల శ్రీనివాస్ కీబోర్డు, తేజ డోలక్ వాద్యసహకారం అందించారు. కళాసేవక్‌పురస్కారాలను ప్రదనం చేసారు. వడ్డి సూర్యప్రకాష్ (తెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య ),దొంతి జంగయ్యగౌడ్(కీర్తిపురస్కార గ్రహీత)లకు కళాసేవక్ పురస్కారాలను ప్రదానంచేసి సత్కరించారు. శ్రీరామకృష్ణ నాట్యమండలి ఈ అవార్డులను అందించింది. శ్రీదక్షిణముఖ అభయాంజనేయస్వామి దేవాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.



జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు . కార్యక్రమంలో సహచర స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్స్ పాల్గొన్నారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : రహమత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లోని ప్రసిద్ధిగాంచిన శివాలయంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పి.వి.రాధా రెడ్డి , కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నేషనల్ సెక్రటరీ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి దంపతులు శివరాత్రి పర్వదినం సందర్భముగా ఆ మహదేవునికి ప్రత్యేక పూజలు చేసారు. వేదపండితులు, ఆలయ చైర్మన్ శంకర్ నాయక్, కమిటీ సభ్యులు రాధ రెడ్డి, రవి శేఖర్ రెడ్డి దంపతులకు స్వాగతం పలికారు.తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ పి.వి. రాధా రెడ్డి మాట్లాడుతూ ఉపవాస జాగరణం తో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా దేవుని కొలిచే పర్వదినం శివరాత్రి అని తెలియజేశారు. ఆ మహా దేవుని అనుగ్రహం తో ప్రతి కుటుంబ సభ్యులందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలన్నారు.పూజలో ఆ మహాదేవునికి ఎంతో అందం గా చేసిన అలంకారం పలువురు భక్తులను ఆకట్టుకుంది.

# పరమేశ్వరుని అనుగ్రహం ప్రజలు అందరిపై ఉండాలి: కార్పొరేటర్ శ్రవణ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పరమేశ్వరుని అనుగ్రహం ప్రజలు అందరిపై ఉండాలని మల్కాజిగిరి కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం మహాశివరాత్రి పర్వ దినం సందర్భంగా ఆయన మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు దేవాలయాలను సందర్శించారు. ఓల్డ్ నేరేడ్ మెట్ కాశీ విశ్వనాధస్వామి దేవాలయం, యాదవ బస్తీ లోని బాలాంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... శివరాత్రి పర్వదినం ఎంతో ముఖ్యమైనదన్నారు. ప్రజలు అందరూ శంభో శంకరుడి కృపాకా టాక్షాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పరమ పవిత్రమైన శివరాత్రి రోజు ఉపవాస దీక్ష,జాగరణలతో గడిపితే ఆ పరమేశ్వరుని ఆశీస్సులు లభిస్తాయన్నారు.

# మహా శివరాత్రి పూజలో నాలుగూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా బాలాంజనేయ స్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక లింగాభిషేకం, బిల్వార్చన, పూజలో పాల్గొన్న నాలుగూరి సాయిబాబా వారి కుటుంబ సభ్యులు.

# శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానంజయ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తజనం

**భక్తులను విశేషంగా ఆకట్టుకున్న చిన్నారి నృత్యాలు**

**ఆలయ ఈవో లావణ్య పర్యవేక్షణలో భక్తులకు సజావుగా స్వామివారి దర్శనం**





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మహా శివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో బుధవారము ఉ.6.00గం.ల నుండి భక్తులు ఆలయానికి వచ్చి అభిషేకములు మరియు అర్చన పూజ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా సాధారణ భక్తులతో పాటుగా ప్రముఖులు కూడా దేవస్థానమునకు విచ్చేసి శ్రీ ధ్యానాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో నెలకొన్న శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తులకు కనువిందు చేసే విధంగా చిన్నారి కళాకారులచే సంగీత నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలను ఆసక్తిగా ఆలకించిన భక్తులు ఆనంద పరవశులయ్యారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య పర్యవేక్షణలో దేవస్థానము ద్వారా చలువ పందిరులు వేసి, మంచి నీరు, ఉపవాస దీక్షలో యున్న భక్తులకు పండ్లు, ఉచిత ప్రసాదములు అందచేయడం జరిగినది.రాత్రి 10.0 ని.లకు మహాన్యాస రుద్రాభిషేకములు, రాత్రి 1.30 ని.లకు నిర్వహించబడు శ్రీ శివ పార్వతుల కళ్యాణములకు మరింత అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

అర్చనలు, అభిషేకముల వద్ద భక్తులకు సకల సౌకర్యాలు కల్పించే విధంగా ఈఓ లావణ్య అర్చక , సిబ్బంది కి ప్రత్యేక సూచనలు చేశారు.

# జీటీఎస్ దేవాలయంలో ఘనంగా "మహా శివరాత్రి" వేడుకలు

**స్వామి వారిని దర్శించుకొన్న రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని జీటీఎస్ కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ భవానీ శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో బుధవారం మహా శివరాత్రి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. తెల్లవారు జాము నుండే అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వేడుకలకు రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ హాజరై స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి గుమ్మడిదళ్ల సుధాకర్ ఆలయానికి వచ్చే భక్తులకు ఏ ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# మల్లన్న దేవాలయంలో... మహాశివరాత్రి పూజలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహాశివరాత్రి పురస్కరించుకొని గౌతం నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ మల్లన్న దేవాల యంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, నాయకులు బైరు అనిల్, వాసగోని శ్రీనివాస్ గౌడ్,మల్లన్న గుడి కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తన పి.హెచ్ డి, డాక్టరెట్. రాజ్యాంగ నిర్మాత, డా. బి ఆర్ అంబేద్కర్‌కు అంకితం

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, పబ్బతి శ్రీకృష్ణ.**




హైదరాబాద్,మేజర్ న్యూస్ : నేను చేసిన పరిశోధనా పీ హెచ్ డీ, డాక్టరేట్ ను మా అమ్మ నాన్న, డా. బాబా సాహెబ్ అంబెద్కర్ కు అంకితం చేస్తున్నట్లు,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్, పబ్బతి శ్రీకృష్ణ. పేర్కొన్నారు.దేశంలో ప్రతిష్టత్మకమైన ఉస్మానియా విశ్వ విద్యాలయం, డిపార్ట్మెంట్ అఫ్ జెనెటిక్స్ నుండి, ఐసోలేషన్ అఫ్ ఆక్టివ్ బయోఫాక్టర్ ఫ్రొం అమరాంతస్ విరిడీస్, ఇట్స్‌ఎమిలియరటివ్ పొటెన్షల్ ఎగైనెస్ట్ ఐసో ప్రో తెరేనల్ ఇందుస్డ మయో కార్డియల్ ఇన్ఫాక్షన్ అను టాపిక్ పైన పరిశోధన చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. పరిశోధన గ్రందాన్ని, పరిశీలించిన డిపార్ట్మెంట్ అఫ్ జనటిక్స్ వారు తనకు పీహెచ్డీ అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు.ఓ మారు మూల ప్రాంతం ఒక్కప్పటి పాలమూరు, పెద్దకొత్త పల్లి మండలం, యపట్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం నుండి మొదలైన నా విద్యా భ్యాసం ప్రాథమిక, మధ్యమిక, జూనియర్ కాళశాల వరకు ఉమ్మడి పాలమూరు లోనే పూర్తయ్యిందని గుర్తు చేశారు. డిగ్రీ హైదరాబాద్ సిటీ కాలేజీ, బి ఇ డి, ఏం. ఇ. డి, ఏం ఎస్సి, ఎమ్మె ఇంగ్లీష్, సెట్, 6 సార్లు టెట్ క్వాలిఫై కావడం జరిగిందని. నా పీహెచ్డీ ఈ దేశం లోని రైతులకు ప్రపంచ మేధావి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. డిపార్ట్ మెంట్ హెడ్, హెచ్. సురేఖ, బి ఓ ఎస్, డా. డా. సుమన్ లత, గైడ్ ప్రొఫెసర్, అనుపల్లి, రోజరాణి, ఎగ్జామినర్, డా. ఏ. శ్రీనివాస్, డా. ప్రశాంత్ తదితరులు పబ్బతి శ్రీకృష్ణ కు పి ఎహ్ డి పట్టా అందించారు.

# ఘనంగా మాజీ కౌన్సిలర్ రంగారావు పుట్టినరోజు వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అపురూపకాలనీలో మాజీ కౌన్సిలర్ రంగారావు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగి రెడ్డి పాల్గొని రంగారావును శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా ప్రెసిడెంట్ దరిమిశెట్టి తులసి, సీనియర్ నాయకురాలు నాగశిరోమణి, సీనియర్ నాయకులు బొబ్బా ప్రసాద్, వైస్ ప్రెసడెంట్ రాహుల్, సెక్రటరి బాలాజీ గౌడ్, సెక్రెటరీ కొమరన్న, యువ నాయకులు హేమంత్, రిషి పాండే, సోను తదితరులు కలసి రంగా రావుని వారి కార్యాలయంలో కలసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసారు. ముందు ముందు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో సంతోషకర వాతావరణంలో చేసుకోవాలని వారు ఆకాంక్షించారు.



చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘాట్ గ్రామంలో శ్రీ భవాని సమేత నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పండగ సందర్భంగా చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, కొర్రపల్లి నవీన్ కుమార్ ,రాయిని రాజు ,పానుగుల జగదీష్ గౌడ్ లు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



శివరాత్రి పర్వదినం సందర్భంగా చంపాపేట్ డివిజన్లో శివ నామ స్మరణతో శివాలయాలు మార్మోగుతున్నాయి. డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో పురాతన శివాలయం దేవాలయంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి , చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ,ఎమ్మ భాష ,బీరప్ప, భాస్కరరావు, గురు ప్రసాద్ లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు... కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం అభినందనీయం

▶ కొత్తూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్ సహకారంతో 4 సిసి కెమెరాల ఏర్పాటు

▶ సిసి కెమెరాలను ప్రారంభించి గోవర్ధన్‌గౌడ్‌ను అభినందించిన కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): శాంతిభ్రదల పరిరక్షణ, నేరాల అధుపులో పోలీసుశాఖకు ప్రజలందరి సహకారం అభినంధణీయమని కొత్తూర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు అన్నారు. దొంగతనాల నివారణ, ప్రజా ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసులు అహర్నిషలు చేస్తున్న కృషి చేస్తూ ప్రధాన కూడళ్ళు, దేవాలయాలు, షాపులు, వర్తక, వాణిజ్యకేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్న పోలీసుశాఖ పిలుపుకు స్పందించి సిసి కెమెరాల ఏర్పాటుకు పలువురు నాయకులు, స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రజలు సహకారం అందించడం ప్రశంసణీయమని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మున్సిపాలిటికి చెందిన కాంగ్రెస్ నాయకులు జాండగూడెం గోవర్ధన్‌గౌడ్ ఆర్థిక సహకారంతో స్థానిక శివాలయంలో ఏర్పాటుచేసిన 4 సిసి కెమెరాల ప్రారంభ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తూర్ ఎస్.ఐ, పోలీసులతో కలిసి సి.ఐ నర్సింహ్మారావు ముఖ్య అతిధిగా హాజరై సిసి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం సిసి కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించిన కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని మిగతా గ్రామాలలో కూడ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ, పోలీసు ఉద్యోగులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

▶ కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కావలి బుగ్గరాములు

▶ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్

▶ రాచకొండ హజ్రత్ గాలిఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ బుధవారం రాచకొండలోని హజ్రత్ గాలిఫ్ దర్గాలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అద్యక్షుడు కావలి బుగ్గరాములు, సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ది జరగాలంటే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి ఇవ్వాలన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన అనుభవం మల్‌రెడ్డికి ఉందన్నారు. కావునా ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి వరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల బాషా, ఎండీ రహీం షరీఫ్, బైకని నరేందర్ యాదవ్, ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

★ జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేసిన...అందెల


బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డిల, ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాదర్గుల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ హాజరై, బిజెపి శ్రేణులు అందరికీ చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులను అందెల శ్రీరాములు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేషన్ లోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ శిశుమందిర్లలో గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు స్కాలర్షిప్ ల చెక్కులను అందించారు. విద్యార్థులు మునుముందు ఉన్నత చదువులు చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించుకునేలా లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. అలాగే తాము చదువుకున్న పాఠశాలకు రానున్న రోజులలో ఏదో ఒకరకంగా సేవలు అందించాలని కోరారు. జస్టిస్



కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ పేరుతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బడంగ్పేట్ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడి యాదగిరి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి ,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, కొంతం ప్రకాశ్ రెడ్డి ,రేసు నరసింహారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, శశివర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, భారతీయ జనతా యువమోర్చా నాయకులు ప్రవీణ్ గౌడ్, సతీష్ ,నంద ,ఆడికే రవితేజ, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

★ మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ శివాలయంలో బడంగ్పేట్ కాశిబుగ్గ దేవాలయంలో శివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన కాశిబుగ్గ శివాలయంలోవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మేయర్ మాట్లాడుతూ... ఆ శివుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం వినాయక హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, వివిధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26):శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి. అందుకే ఈ రోజున భక్తులు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో త్రినేత్రుడుని కొలుస్తారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఉదయం 4:00 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు ఆ మహాదేవుని దర్శన భాగ్యం కలిగించారు. హరి నామ స్మరణతో శంభో శివ శంభో శంకర అంటూ భక్తులు పరవశించిపోయారు. ఉపవాస దీక్షలతో సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తులు ఆలయానికి చేరుకొని దీక్షలు విరమించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాన్ని కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం 6 గంటలకు స్వామివార్ల పల్లకి సేవ నిర్వహించి, రాత్రి 8 గంటలకు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం జరిపించారు. రాత్రి 10 గంటల నుండి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించిన అనంతరం జాగరణ కార్యక్రమం ఏర్పాటు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తనలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.



# పెద్ద మాడ్గుల స్వయంభూ శివాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి పూజలు

★ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): మాడ్గుల మండలం పెద్దమాడ్గుల స్వయంభూ శివాలయాన్ని బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి, ఆలయకమిటి చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, ముదెంటి దేవయ్యగౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్,మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎంసి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి, మసున విష్ణునేత, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, ఆలయకమిటి సభ్యులు బత్తుల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి గర్భగుడిలో శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయకమిటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయకమిటి సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

# పరమేశ్వరుడికి అభిషేకం నిర్వహించిన బాలాపూర్ ఇన్ స్పెక్టర్ సుధాకర్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం కొత్తపేట వెంకటాపురం గ్రామ సరి హద్దుల్లో గల నూతనంగా నిర్మించిన కాశీ విశ్వనాథ స్వామి కి బుధవారం బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీనివాస్,ఎస్ ఐ జానీ భాష, ఆలయ కమిటీ అధ్యక్షులు సిలివేరి సాంబశివ, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ సివి రామన్ ఎక్సెలెన్స్ అవార్డుకు ఎంపికైన ఉస్మానియా వీసి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ప్రముఖ అడ్మినిస్ట్రేటర్, సివిల్ ఇంజనీర్ నిపుణులు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. కుమార్ మొలుగరం ఈ ఏడాది సర్ సివి రామన్ ఎక్సెలెన్సీ అవార్డు - 2025 కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధాలు పురం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు .ఈనెల 28, శుక్రవారం ఈ అవార్డును ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో ప్రధానం చేస్తారని తెలిపారు. ప్రొ. కుమార్ మొలుగూరమ్, వైస్-ఛాన్సలర్, సివిల్ ఇంజనీరింగ్‌లో అత్యంత గౌరవనీయమైన విద్యావేత్త మరియు పరిశోధకుడు, అతని వృత్తి జీవితం 29 సంవత్సరాలకు పైగా విస్తరించి ఉందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ డిగ్రీ, జె.ఎన్.టి. విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ డిగ్రీ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బొంబాయి నుండి డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. ప్రస్తుతం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సివిల్ ఇంజనీరింగ్ సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడని చెప్పారు. అంతర్జాతీయ మరియు జాతీయ జర్నల్‌లు మరియు కాన్ఫరెన్స్‌లలో ప్రచురించబడిన 100 కంటే ఎక్కువ పరిశోధనా పత్రాలను సైతం రచించారనీ అన్నారు. 90 కంటే ఎక్కువ ఎం ఇ డిజర్టేషన్‌లు మరియు అనేక పీహెచ్డీ థీసిస్‌లకు పర్యవేక్షణ వహించినట్లు తెలిపారు. 2018లో తెలంగాణ ప్రభుత్వం నుండి "ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డు", ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా మరియు తెలంగాణ ప్రభుత్వం నుండి "ఇయర్ ఆఫ్ 2018 ఇంజనీర్" అవార్డు మరియు 2019లో స్మార్ట్ ఇన్‌ఫ్రా ట్రస్టీ ఆఫ్ ఇండియా ద్వారా విశ్వేశ్వరయ్య ఉత్తమ ఫ్యాకల్టీ అవార్డుతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నట్లు గుర్తు చేశారు. 2019 మరియు 2020 సంవత్సరాలకు టి ఎస్ - పి జి సెట్ కన్వీనర్, ఓయూ లో అదనపు పరీక్షల నియంత్రణ అధికారి, సివిల్ ఇంజనీరింగ్‌లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ మరియు ఓయూ సి ఇ లో మూల్యాంకనం మరియు మౌలిక సదుపాయాల డైరెక్టర్, ఓయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి, వైస్-ప్రిన్సిపాల్, యు సి ఇ , ఓ యు మరియు అర్బన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ వంటి అనేక ముఖ్యమైన పరిపాలనా పాత్రలను నిర్వహించారు. విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలతో పాటు ప్రక్రియలను ఆధునీకరించడానికి పరీక్షల విభాగంలో అనేక డిజిటల్ సంస్కరణలను ప్రారంభించాడు. 2018 నుండి 2021 వరకు ప్రతిష్టాత్మక యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్‌గా పని చేసినట్లు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం శతాబ్ది వారసత్వానికి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా తెలంగాణ ప్రభుత్వం అతన్ని నియమించింది.

అతను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, రవాణా ఇంజనీరింగ్ కార్యక్రమాన్ని స్థాపించడంలో కీలక పాత్ర పోషించాడు.ప్రొ. కుమార్ యొక్క అంతర్జాతీయ అనుభవంలో వివిధ ప్రపంచ నగరాల్లో (20 నగరాలు మరియు 15 దేశాలు) పరిశోధనను సమర్పించడం మరియు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై ముఖ్యోపన్యాసాలు మరియు సెషన్ చైర్‌లను అందించడం జరిగాయన్నారు . అతను 2022 నుండి 2024 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ డీన్‌గా అత్యున్నత విద్యా స్థానాన్ని కూడా కలిగి ఉన్నాడన్నారు. 2024 అక్టోబర్ 19న ఉస్మానియా విశ్వవిద్యాలయం 26వ వైస్-ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాబోయే సంవత్సరాల్లో తన మాతృసంస్థను కీర్తి శిఖరాలకు తీసుకెళ్లడానికి ఆయనకు లోతైన నిబద్ధత ఉన్న వ్యక్తిగా ఆయనను కొనియాడారు.

# రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ జనరల్‌గా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలం ఐదేళ్లు పొడిగింపు




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ జనరల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలాన్ని ఐదేళ్లు పొడిగించింది. దీంతో 2030 జనవరి వరకు ఈ పదవిలో ఉండనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కజకిస్తాన్ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పొడిగింపు భారత్ - కజకిస్తాన్ సంబంధాల బలోపేతంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా వచ్చింది. వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడి తదితర రంగాల్లో ఆయన రెండు దేశాల మధ్య పరస్పర సహకారం, ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డారు. తనపై ఉంచిన నమ్మకానికి కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖకు, భారత్‌లోని కజకిస్తాన్ రాయబారి నుర్లాన్ జల్గస్బాయేవ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సు - మహిళా వ్యాపారవేత్తలకు వినూత్న వేదిక




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :హైదరాబాద్ గచ్చిబౌలిలో ఫిబ్రవరి 28 నుండి మార్చి 1 వరకు ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (WISE) 2025 ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమాన్ని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (COWE) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు.ఈవెంట్‌లో బీ2బీ ఎక్స్‌పో, ప్యానెల్ చర్చలు, నెట్‌వర్కింగ్ సెషన్లు ఉంటాయి. %మీావీజు% మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహిస్తున్న ఈ సదస్సు ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు గ్లోబల్ మార్కెట్‌లో కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. నౌకాదళం, రైల్వేలు, అపోలో హాస్పిటల్స్, ఎన్ఎండీసీ వంటి 40కి పైగా కార్పొరేట్ కంపెనీల ప్రొక్యూర్మెంట్ టీమ్స్ ఇందులో పాల్గొననున్నాయి.ఈ సదస్సులో ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, క్రాస్-బోర్డర్ కోలాబరేషన్ అంశాలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. 108 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు 'శక్తి' అవార్డులు అందజేయనున్నారు. సంస్థాపక డైరెక్టర్ శైలజా రెడ్డి మాట్లాడుతూ, ఇది మహిళా వ్యాపారవేత్తలకు నెట్‌వర్కింగ్, వ్యాపార విస్తరణ కోసం ఒక గొప్ప వేదిక అవుతుందన్నారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు 10కోట్ల విరాళాం







జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్సిస్టిట్యూట్ క్యాన్సర్ పై పరిశోధనలకు పెద్ద పీట వేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తమ పరిశోధన విభాగమైన ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను భారీ ఎత్తున విస్తరిస్తూ అత్యాధునిక పరిశోధనా పరికరాలను సమకూర్చుకోవాలని నిర్ణయించింది. ఇలా పరిశోధనలకు పెద్ద పీట వేయాలని నిర్ణయించిన సంస్థ నిర్ణయానికి ఊతమిస్తూ డా. రాఘవేంద్ర ప్రసాద్, కళ్యాణి ప్రసాద్ దంపతులు 10 కోట్ల రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ నిధులతో హాస్పిటల్ ఆవరణలో సరికొత్తగా ఏర్పాటు చేస్తున్న పరిశోధనా విభాగాన్ని అత్యాధునిక సాంకేతికతో కూడిన పరికరములు కొనుగోలు, పరిశోధనల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, పరిశోధనలను చేయనున్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన సరికొత్త పరిశోధనాశాలను కళ్యాణి ప్రసాద్ పరిశోధనాలయంగా పేరు పెట్టనున్నారు. దాతలకు స్వాగతం పలుకుతూ డా. కె కృష్ణయ్య, సీఈఓ , మాట్లాడుతూ హాస్పిటల్ చేస్తున్న సేవలను, 25 సంవత్సరములుగా సాగుతున్న సంస్థ ప్రయాణాన్ని వివరించారు. అలానే చికిత్స తో పాటూ పరిశోధనలకు మొదటి నుండి హాస్పిటల్ పెద్ద పీట వేస్తోందని అయితే నిధుల కొరత కారణంగా కొంత ఆలస్యమైనా ప్రస్థుతం దాతల ద్వారా అందిన సహాయంతో దీనిని వేగవంతం చేస్తామని అన్నారు. అనంతరం నందమూరి బాలకృష్ణ, ఛైర్మన్, మాట్లాడుతూ ముందుగా సభికులకు, రాష్ట్ర ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంస్థను స్థాపించే సమయంలో పేదలకు అందుబాటైన ధరలలో ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్స అందించాలనేది మొదటి లక్ష్యమైతే క్యాన్సర్ పై పరిశోధనలు చేయడం ద్వారా వ్యాధిని నిరోధించడంతో పాటూ భారత దేశ అవసరాలకు అనుగుణంగా వ్యాధి కారకాలపై పరిశోధనలు చేయాలనేది మరో లక్ష్యంగా చేర్చడం జరిగిందని చెప్పారు. సాధారణంగా రోగులు లేదా చిన్న పిల్లల చికిత్స కోసం విరాళాలు అందిస్తుంటారని అయితే డా. ప్రసాద్ గారు సైన్స్ పరిశోధనలకు విరాళం ఇవ్వడానికి ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. శివరాత్రి పర్వదినాన ఇంతటి మంచి కార్యక్రమానికి స్వీకారం చుట్టడం శుబదాయకమన్నరు. కళ్యాణి ప్రసాద్ క్యాన్సర్ పై పోరాడి విజయాన్ని సాధించిన పిమ్మట ఈ నిర్ణయం తీసుకోవడాన్ని అభినందించారు. ఇలా అందించిన విరాళంలో ప్రతి పైసాను సద్వినియోగం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డా. రాఘవేంద్ర ప్రసాద్ ను ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చ్ ఫౌండేషన్ లో బోర్డు మెంబర్ గా చేరాలని అహ్వానించారు. డా. ప్రసాద్ దంపతులు అందించిన విరాళం భవిష్యత్తులో సైన్సు పరిశోధన కోసం విరాళాలు అందించేందుకు మరింత మంది దాతలకు స్పూర్తినిస్తున్నందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# గీతంలో అనువాదంపై జాతీయ కార్యశాల

## వక్తలుగా ప్రముఖ విద్యా సంస్థల ప్రొఫెసర్స్,సదస్యులుగా పాల్గొంటున్న ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'అనువాదం: చరిత్ర, తేడాలు, పునరుద్ధరణలు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ వర్క్ షాపును డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు.దీనిని సద్వినియోగం చేసుకోవాలని సదస్యులకు సూచించారు.

ఈ రంగంలోని ప్రముఖ పండితులు, నిపుణులను ఒకచోట చేర్చిన ఈ కార్యశాలలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి విశిష్ట పూర్వ ప్రొఫెసర్లు అల్లాడి ఉమా, ఎం.శ్రీధర్‌బీ మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ జె.బాలసుబ్రమణ్యంబీ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ, స్వతంత్ర స్కాలర్. అనువాదకురాలు, కార్యకర్త వి.గీత వంటి గౌరవనీయమైన వ్యక్తులు ప్రధాన వక్తలుగా పాల్గొంటున్నారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఉమా, ప్రొఫెసర్ శ్రీధర్ 'అనువాదం, చర్చలు, సమస్యలు, సవాళ్లు', 'అనువాద సాధనలో గుర్తింపులు, తేడాలు, మార్జినాలిటీలు' అనే అంశాలపై ఆలోచింపజేసే ఉపన్యాసాలు ఇచ్చారు. 'తమిళ కుల వ్యతిరేక రచన: ఆలోచనలు, అనువాద నెట్ వర్క్' అనే సెషన్లో డాక్టర్ బాలసుబ్రమణ్యం భాష, సామాజిక న్యాయం యొక్క ఖండనలను వివరించారు.

'స్త్రీవాద అభ్యాసంగా అనువాదం: పదాలు, వ్యక్తీకరణలతో పోరాటాలను లెక్కించడం', 'ఆంగ్లంలోకి పాఠాలను అందించడం: గమనికలు, వ్యాఖ్యానాలకు మించి ఎంత సందర్భం అవసరం?' అనే అంశాలను వి.గీత విపులీకరించారు. 'భాష, ఆపదలు', 'మౌఖికం, మార్జినాలిటీ, ఉనికిలో లేని ఆర్కైవ్' అనే అంశాలపై ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ ప్రసంగించడంతో పాటు కీలకమైన భాషాపరమైన ఆందోళనలను ప్రస్తావిస్తారు.ఢాక్టర్ జోజ్ ధేల్ రాహుల్ హిరామన్, డాక్టర్ సుష్మితా పరీక్, డాక్టర్ ప్రతిమ్ దాస్ ఈ వర్క్ షాపును నిర్వహిస్తున్నారు. ఆంగ్ల, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, విశిష్ట అతిథులను హృదయపూర్వకంగా స్వాగతించి, కార్యక్రమం ప్రధాన ఉద్దేశం, లక్ష్యాలను వివరించారు.గొప్ప చర్చలు, మేధోపరమైన కార్యకలాపాలతో, సాంస్కృతిక కథనాలు, చరిత్రలను రూపొందించడంలో అనువాద పాత్రపై అర్థవంతమైన సంభాషణను పెంపొందిస్తోన్న ఈ కార్యశాలలో హైదరాబాద్, ఢిల్లీ,మద్రాసు, పాండిచ్చేరి, కలకత్తా విశ్వవిద్యాలయాలతో పాటు ఇఫ్లూ, ఐఐటీ మద్రాసు వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి దాదాపు 38 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఇది విజయవంతంగా ముగిశాక, ఇందులో పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలను ప్రధానం చేస్తారు.

# ఆది దేవుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : శివరాత్రి పర్వదినం సందర్భంగా కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి గౌడ్ జి రామన్ గౌడ్ లు హిమాయత్ నగర్ డివిజన్లోని అన్ని శివాలయాలను దర్శించుకున్నారు. శివనామ స్మరణ చేస్తూ భక్తులతో కలిసి శివుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా విటల్వాడీలోని శివాలయంలో భక్తులకు ఫలహారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కోటి సూర్యుల శక్తి సమానుడు ముక్కంటి అన్నారు. ఆది దేవుడు శివుని ఆశీస్సులు డివిజన్ ప్రజలందరికీ ఉండాలని ప్రార్ధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్, ప్రియ రాజ్, సంజీవరెడ్డి, రమేష్, జైస్వాల్ ,సందీప్ ,హితేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పండుగను జరుపుకున్న నగరవాసులు

## కిటకిటలాడిన శివాలయాలు....భారీగా తరలివచ్చిన భక్తులు...




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని బుధవారం ఉదయంనుంచే నగరవాసులు సంబంధిత శివాలయాలకు భక్తులు తరలివచ్చి,శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. స్వామివారిని దర్శించుకోడానికి పలు ప్రాంతాల్లోగల శివాలయాలు భక్తుల రద్దీతో దర్శనం ఇచ్చాయి. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీవారు పూర్తి ఏర్పాట్లు చేపట్టారు. మూసినదితీరం కిషన్‌బాగ్‌లోని ప్రముఖ దేవాలయం అయిన "కాశిబుగ్గ" దేవాలయంకు భక్తులు భారీగా తరలివచ్చి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పురానాపూల్‌ చౌరస్తాలోగల శివాలయంకుకూడ భారీగా ప్రజలు తరలిరావడంతో, పురానాపూల్‌ చౌరస్తావద్ద ట్రాఫిక్‌ స్తంభించిపోయింది. రహీంపురా సత్తెన్నగల్లీలోని శివాలయంలోకూడ వేలాది మంది భక్తులు తరలివచ్చి,స్వామివారిని దర్శించుకున్నారు. ఈ దేవాలయంలో శివ,పార్వతుల కళ్యాణం కార్యక్రమంకూడ అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం అన్ని శివాలయాలు ఉదయంనుంచి రాత్రిదాక ఓం నమః శివాయ నామంతో దద్దరిల్లిపోయాయి. ముందు జాగ్రత్త చర్యగా స్థానిక పోలీసులు దేవాలయాలవద్ద భారీగా పోలీసు బందోబస్తును చేపట్టగా, ట్రాఫిక్‌ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు స్థానిక ట్రాఫిక్‌ పోలీసులుకూడ తమవంతు విధులు నిర్వహించి,ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు.

# సోమనాథ క్షేత్రంలో వైభవంగా మహ శివరాత్రి మహోత్సవ వేడుకలు

▶▶ విశేషంగా హాజరైన భక్తులు - అభిషేకాలు, అర్చనలు - మహా మృత్యుంజయ యాగం ▶▶ పరమశివుడికి ప్రత్యేక పూజలు చేసిన ప్రజా ప్రతినిదులు, ఉన్నతాధికారులు ▶▶ ప్రజాప్రతినిదులను సత్కరించిన క్షేత్ర నిర్వాహకులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం సాగర్‌ రహదారి సోమగిరిపై వెలసిన సోమనాథ క్షేత్రంలో మహా శివ రాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పరమశివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర నిర్వామహకులు ప్రత్యేక అఖండ మహా మృత్యుంజయ యాగం నిర్వహించారు. మధ్యాహ్నం విశేషంగా హాజరైన భక్తులు అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. రాత్రి మహాన్యాస పూర్వక శత ఏకాదశ రుద్రాభిషేకము కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహోత్సవం సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిదులు, ఉన్నతాధికారులు క్షేత్రాన్ని సందర్శించి దేవ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రజా ప్రతినిదులను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రంలో మహా శివరాత్రి వేడుకలను వైభవంగా నిర్వహించడం పట్ల క్షేత్ర నిర్వాహకులను ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా క్షేత్ర నిర్వాహకులు కౌశిక్‌ మహర్షి, రఘురాములు, సంజీవయ్యలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా క్షేత్రంలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగాజరిగాయని భక్తులు విశేషంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహి ంచి పరమ శివుడి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు.



# మహాశివుడి మహాశివరాత్రి పర్వదిన వేడుకలు



జీడిమెట్ల మేజర్‌ న్యూస్‌ :కోరిన కోర్కెలు తీర్చుతూ, భక్తులకు కొంగుబంగారాన్ని అందిస్తున్న మహాశివుడి మహాశివరాత్రి పర్వదినాన హర హర మహాదేవ.. అంటూ నీలకంఠ స్వామిని భక్తిప్రపత్తులతో కొలిచేందుకు భక్తులు.. చిన్నా, పెద్ద అందరూ ఆలయాలకు క్యూ కట్టారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా కుత్బుల్లాపూర్‌ నియోజకవర్గ పరిధిలోని సూరారంలో గల శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో, మాణిక్య నగర్‌ లోని శ్రీ కామాక్షి ఏకాంభ్రనాథ్‌ ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో యువ నేస్తం ఫౌండేషన్స్‌ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్‌ గౌడ్‌ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్‌ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌ గౌడ్‌, మాణిక్యనార్‌ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహేష్‌, సభ్యులు సురేష్‌, ఖలీల్‌, రాజేష్‌, నాగరాజ్‌, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధీశ్వర సేవలో నేతలు, పోలీసుశాఖ అధికారులు



రహ్మత్‌నగర్‌, మేజర్‌ న్యూస్‌. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుదవారం డివిజన్‌ పరిధిలోని ఎన్‌ఎస్‌బీ నగర్‌ కొండపై వెలిసిన గోరఖ్‌నాథ్‌ శివా మందిర్‌లో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారికి ఘనంగా పూజలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ఏర్పాటు చేసిన బద్రత సౌకర్యాలను పరిశీలించిన ఎస్‌ఆర్‌నగర్‌ ఏసీపి వెంకటరమణ స్థానిక కార్పొరేటర్‌ సీఎన్‌.రెడ్డి అలాగే బోరబండ సీఐ వీర శేఖర్‌తో కలిసి శివునికి పాలు, నీటితో అభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఆహుతులను శాలువా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష్యులు రతన్‌ ఛత్రి, సభ్యులు ఆకాష్‌ రాయి, వసంత్‌ తామంగ్‌, సామాజిక సేవ నేత రవి తాప, కాంగ్రెస్‌ పార్టీ నేతలు, పెద్ద సంఖ్యలో నేపాల్‌కు చెందిన శివ భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో...మార్మోగిన ఆలయాలు





మల్కాజిగిరి, మేజర్‌ న్యూస్‌: మహాశివరాత్రి పురస్కరించుకుని ఓం నమ : శివాయ..ఓం నమ : శివాయ..ఓం నమ : శివాయ..అంటూ భక్తుల శివనామస్మరణతో...మల్కాజిగిరిలోని పలు శివాలయాలు మార్మోగాయి. భక్తుల రాకపోకలతో కిక్కిరిసిపోయాయి. శివుడికి అభిషేకాలు,అర్చనలు చేస్తూ భక్తులు పరవశించి పోయారు. పాత మల్కాజిగిరి లోని శివాలయం భక్తుల రాకపోకలతో సందడిగా మారింది. గౌతం నగర్‌ డివిజన్‌ పరిధిలోని ఐనగర్‌ లోని శ్రీ విజయ వినాయక దేవాలయం, ప్రశాంత్‌ నగర్‌ , మౌలాలి హనుమాన్‌ నగర్‌, వినాయక్‌ నగర్‌ , నేరేడ్‌ మెట్‌ లలోని శివాలయాలలో పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలను దర్శించుకున్నారు. భక్తులు ఉపవాస ధీక్ష చేపట్టి, రాత్రి జాగారణ చేసి పరమ శివుని సేవలో పరవశించిపోయారు.

# శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా మహ శివ రాత్రి వేడుకలు

– విశేషంగా హాజరైన భక్తులు – భక్తులకు పండ్లు పంపిణీ చేసిన శ్రీ మల్లికార్జున భక్త సమాజం –పరమేశ్వరుడి ఆశీర్వాదం అందరిపై ఉంటుంది శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్‌ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్‌




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః బిఎన్‌రెడ్డినగర్‌ డివిజన్‌ సాహెబ్‌నగర్‌లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివ రాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి క్యూ కట్టి మహా దేవుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటి చైర్మన్‌ ముద్దగౌని స తీ ష్‌ క ు మ ా ర్‌ గౌ డ్‌ ఆధ్వర్యంలో ఆలయ కమిటి సభ్యులు ఆలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. వేడుకలకు విశేషంగా హాజరైన భక్తులకు శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, ఆలయ కమిటి చైర్మన్‌ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్‌ మాట్లాడుతూ ఆలయంలో మహా శివ రాత్రి వేడుకలు వైభవంగా జరిగాయని భక్తులు విశేషంగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక సంతృప్తి కలుగుతుందని, ప్రతి ఒక్కరు తమకు దొరికిన ఖాళీ సమయాన్ని ఆలయాల సందర్శను కెటాయించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆలయాల సందర్శన ద్వారా ప్రతి ఒక్కరిలో శాంతి సౌభ్రాతృత్వం చేకూరి శాంతి సమాజం దిశగా పయనిస్తారని ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్‌ ఆకాంక్షించారు.



మహాశివరాత్రి పర్వదినాన కర్మన్ఘాట్‌ ఓల్డ్‌ విలేజ్‌ లో నెలకొన్న ప్రసిద్ధ పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ భవాని సమేత నాగలింగేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చంపపేట్‌ డివిజన్‌ కార్పొరేటర్‌
వంగా మధుసూదన్‌ రెడ్డి కర్మన్‌ ఘాట్‌ ,మేజర్‌ న్యూస్‌